

## మానులో మాను

ప్రకృతి గీసిన చిత్రాలు బహు విచిత్రంగా ఉంటాయని చెప్పడానికి ఉదాహరణే ఈ చిత్తరువు. చెట్టాపట్టాలేసుకున్న చెట్లు ఎంత ముచ్చటగా ఉన్నాయో కదా! ఆ తరువుల మధ్య కన్ను గీటిన మిన్ను మరో వృక్షాన్ని ఆవిష్కరించింది. ఆ ముచ్చటకు సంబురపడిన కపోత విలాసం చూడండి! ఈ దృశ్యం చూసి ఉంటే.. దేవులపల్లి 'మానులో మానునై' అని పల్లవించేవాడేమో! చిగురాకులపై చిక్కిన రెక్కల సవ్వడిని తన కెమెరాలో అందంగా బంధించాడు హంగేరీ ఫొటోగ్రాఫర్ బా డరోగ్జి.